
# పోలింగ్ అధికారులకు సూచనలు మరియు పోలింగ్ నిర్వహణ

## పోలింగ్ తేది : 13-05-2024

1. 12-05-2024 వ తేదీన ఉదయం 8:00 గం॥లకు Distribution కేంద్రానికి చేరుకోవాలి.
2. ఉదయం 9:00 గం॥లకు మనకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ (P.S) లోని ఇతర పోలింగ్ సిబ్బందిని గుర్తించాలి.
3. ఉదయం 10:00 గం॥లకు మనకు కేటాయించిన పోలింగ్ స్టేషన్(P.S)కు సంబంధించిన పోలింగ్ సామాగ్రి నందు (A) Paper Seal (B) Pink seal (C) Marked copy (D) Indelible ink (E) Register of Voters 17-A Form (F) 17-B Form (G) Account of Votes Record 17-C (H) P.O. Diary (I) Tendered Ballot papers లోక్‌సభ(White) అసెంబ్లీ(pink) (J) special Tags (K) Address tags (L) Arrow cross rubber stamp మిగతా అన్ని covers, forms, Annexures Annexure-3 (page No: 96) Material List ప్రకారం తీసుకోవాలి. ఇతర పోలింగ్ సామాగ్రితో పాటు CONTROL UNIT (C.U), V.V.PAT మరియు BALLOT UNIT(B.U) (లోక్‌సభ మరియు అసెంబ్లీ) లను తీసుకోవాలి.
4. P.O. తనకు ఇచ్చిన C.U, V.V.PAT, B.U, Green Seal, special Tag, Tendered votes (white)(pink) నంబర్లను నోట్ చేసుకోవాలి.
5. E.V.M లలో C.U, V.V.PAT, B.U లు సరిగా పనిచేస్తున్నాయో లేదో చూసుకోవాలి. (అవసరమైతేనే) C.R.C (close - Result - clear) చేసి పరీక్షించుకోవాలి. Battery High లో ఉండాలి. C.U, V.V.PAT లను OFF చేయాలి.
6. 12-05-2024 మధ్యాహ్నం 3:00 గం॥లకు అన్ని Annexures, forms, covers, B.U, C.U మరియు V.V.PAT లను Pack చేసుకొని మనకు కేటాయించిన వాహనంలో సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్(P.S)కు చేరాలి.
7. 12-05-2024 సాయంత్రం P.S సంబంధించిన Seating Arrangements in & out passage, రహస్య ఓటింగ్ గదులు - 2 (1 లోక్‌సభ 2. అసెంబ్లీ) ఏర్పాటుకు కావలసిన సామాగ్రిని స్థానిక సిబ్బంది ద్వారా తెప్పించుకొని అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి.
8. పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన పోస్టర్స్ (1) పోలింగ్ ప్రాంతాన్ని తెలిపేది. (2) అభ్యర్థుల వివరములు (లోక్‌సభ, అసెంబ్లీ) తెలిపే FORM - 7-A (3) Printed Sample of EVM Ballot Unit లను పోలింగ్ స్టేషన్(P.S) ముందు వైపు గోడకు అతికించాలి. P.S కు 100 మీటర్ల పరిధిలో వివిధ పార్టీల జెండాలు, బ్యానర్లు లేకుండా చూడాలి.
9. పోలింగ్ స్టేషన్‌కు (P.S) సంబంధించిన కవర్లు, Annexure లను pockets ప్రకారం వేరు చేసుకొని అవసర సమాచారాన్ని వాటిపై పూరించుకోవాలి. కవర్లపై క్రమసంఖ్య (sl.No.) వేసుకోవాలి. MOCK POLLING, అసలు పోలింగ్‌కు కావలసిన సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలి.
10. పోలింగ్ గది నమూనా అమరిక (గదిని బట్టి అనుకూలంగా)




(1) Polling officer (A.P.O) (A) Marked copy నిర్వహణ (B) ఓటర్లను గుర్తించుట

(2) Polling officer (A) Indelible ink (B) voter Register 17-A నిర్వహణ

(3) Polling officer (A) voter slips-2 (తెలుపు - గులాబి)

(4) Polling officer (A) లోక్‌సభ C.U నిర్వహణ (white slips)

(5) Polling officer (A) అసెంబ్లీ C.U నిర్వహణ (pink slips)


## Presiding Officer (P.O) విధులు

(A) పోలింగ్ విధానాన్ని పరిశీలించుట (B) P.O diary నిర్వహణ
(C) Mock poll, ఓటింగ్ నిర్వహణ, అందరి అనుసంధానం.


11 13.05.2024 పోలింగ్ రోజు చేయవలసిన కార్యక్రమములు

A) ఉదయం 5:00 గం॥లకు పోలింగ్ ఏజెంట్ నుండి Form-10 తీసుకొని వారిని (లోక్‌సభ, అసెంబ్లీకి) వేరువేరుగా appoint చేసుకోవాలి.
B) Form-10 లో అభ్యర్థి, ఎలక్షన్ ఏజెంటు సంతకాన్ని సరిచూచుకోవాలి.
C) Agent అదే P.S గాని లేదా అదే అసెంబ్లీకి చెందిన వారై ఉండాలి.
D) ఒక అభ్యర్థికి ఒక ఏజెంటు ఇద్దరు Relief agents ఉండవచ్చు కాని P.S లో ఒకరే ఉండాలి.
E) Agents కు Entry Pass (Annexure-12) Page No: 1?5) లను ఇవ్వాలి.
F) Agents కు పోలింగ్ నిబంధనలు (Marked copy బయటకు తీసుకెళ్ళకూడదు. 3:00 గం॥ల తరువాత Relief ఉండదు వంటివి) తెలపాలి.
G) వారికి (1) National Parties (2) state Parties (3) un recognised parties వంటి క్రమంలో P.O's వెనుక వైపు సీటు కేటాయించాలి.

12) MOCK POLL (మాదిరి పోలింగ్) నిర్వహణ
13.05.2024 ఉదయం 5:30 గం॥లకు (పోలింగ్‌కు 90 ని॥ల ముందు) Agents సమక్షంలో వారు లేకున్నను 15 ని॥లు ఆగిన తరువాత Micro observer లేదా ఇతర పోలింగ్ సిబ్బంది సమక్షంలో Mock poll జరపాలి.




13) ఒక టేబుల్ పై CU ను మరొక టేబుల్ పై B.U మరియు V.V.PAT లను ఉంచాలి. ప్రక్క పటములో చూపిన విధముగా కనెక్షన్ (B→V→C) ఇవ్వాలి. C.U లో వెనుక ఉన్న switch ను ON చేయాలి. Beep శబ్దం వస్తుంది. C.U లో ఆకుపచ్చ (Green) బల్బు వెలుగుతుంది. Display లో (C.U. కంటె ముందు V.V.PAT on చేయాలి)
B→V→C



ఇలా చూపుతుంది

14) ఇపుడు B.U లో clear Button నొక్కాలి. VOTES =0 అని చూపుతుంది. V.V.PAT Ready అని తెలిపే 7 slips drop box లో పడతాయి (లేదా CRC చేయవచ్చు) B.U లో ఎటువంటి ఓట్లు లేవని V.V.PAT లో ఎటువంటి slips లేవని Agents కు చూపించాలి. తరువాత Mock poll జరపాలి.

15) MOCK POLL: లోక్‌సభ, మరియు అసెంబ్లీ, రెండింటికి వేరువేరుగా ఈ Mock polling జరపాలి. P.O మరియు A.P.O లు రెండూ వారి Agents సమక్షంలో ప్రత్యేకంగా ఒకేసారి మాదిరి పోలింగ్ జరపాలి.
A) Agents సమక్షంలో CU లో Ballot Button నొక్కాలి. CU లో Busy Lamp (Red) B.U లో Ready lamp (green) వెలుగుతుంది.

b) ఏజెంటును (Agent) ఏదో ఒక అభ్యర్థికి B.U లోని నీలం(blue) button నొక్కి ఓటు వేయమని చెప్పాలి. ఓటు వేయగానే C.U లో Red lamp, B.U లో green lamp ఆరి పోతాయి. Beep శబ్దం వస్తుంది.
c) ఓటు వేసినప్పుడు CANDIDATES LAMP (RED) కొన్ని క్షణాలు వెలుగుతుంది.
d) V.V. PAT లో ఓటు పడిన అభ్యర్థి గుర్తు, పేరు, క్రమ సంఖ్య, చిన్న కాగితం స్లిప్ మీద ముద్రించ బడుతుంది. దీనిని V.V. PAT కిటికి లో నుండి చూడవచ్చు. ఇది 7 సెకన్ల వరకు కనబడి తరువాత DROP BOX లో పడిపోతుంది.
e) ఇలా ఏజంటు ద్వారా 50 ఓట్లు తక్కువ కాకుండా ఓటు వేయించి వారిని Note చేసుకోమని చెప్పాలి. అన్ని గుర్తులకు (NOTA తో సహా) కనీసం ఒక ఓటు అయినా వేయించాలి.
f) ఇప్పుడు TOTAL BUTTON నొక్కాలి. పోలైన ఓట్లను తెలుపుతుంది "DISPLAY" లో ఇలా కనబడుతుంది. తరువాత

Battery High 95 percent → Date: — Time: — → candidates → Total polled votes

g) 'CLOSE BUTTON నొక్కాలి. Display లో ఈ క్రింది విధంగా చూపుతుంది.

CLOSING → Date: — Time: — → Sl. No: — → candidates → Total polled votes → Poll closed

h) తరువాత Result Button' నొక్కాలి 'Display' లో ఇలా చూపుతుంది.

Computing Result → Poll Result Date: → P.S.T PET → Srl No: → Candidates → Total polled votes → Cd: 01 votes → Cd: 02 votes → Cd. votes → END

i) Agents వారు వేసిన ఓటును సరి చూసుకోమని చెప్పాలి. అలాగే V.V.PAT, Drop Box లోని slips ను తీసి ఒక్కొక్క అభ్యర్థికి poll అయిన ఓట్లు లెక్కించి Agents సరిచూడమనాలి. వారు సమ్మతించిన తరువాత "CLEAR BUTTON" నొక్కాలి.
j) 'clear Button' నొక్కగానే ఎక్కువ సమయం "BEEP" శబ్దం (14 సెకన్లు) వస్తుంది. వేసిన ఓట్లు 'DELETE' అయిపోతాయి. అప్పుడు Display లో ఇలా కనపడుతుంది.

Deleting polling votes → cds— → Total polled votes → Cd = 01 votes = 0 → Cd: 02 votes: 0 → END

k) Mock poll అయిన తరువాత Agents నుండి P.O. Report Part-I (Mock Poll Certificate) Annexure: 5 (Page No: 100) నందు సంతకాలు తీసుకోవాలి. (Loksabha మరియు Assembly రెండింటికి)

16) ఉ॥ 6:30 ని॥లకు MOCK POLL SLIPS (50+7) sealing చేయుట
A) Mock poll slips (లోక్‌సభ మరియు అసెంబ్లీ వేరు వేరుగా) వాటి వెనుక వైపున "మాక్ పోల్ స్లిప్" (Mock poll slips) అని వ్రాసి యున్న రబ్బరు స్టాంపు వేయాలి. వీటిని మందపాటి నల్లకాగితం (Black Paper) కవర్‌లో ఉంచి సీల్ చేయాలి. ఆ కవర్‌పై P.O మరియు AGENTS సంతకాలు చేయాలి.
కవర్ మీద P.S. సంఖ్య ____ P.S. పేరు ____ అసెంబ్లీ సంఖ్య ____ పేరు ____ పోలింగ్ తేది ____ (వ్రాసి కవర్ పై భాగాన "మాదిరి పోలింగ్" V.V.PAT slips అని వ్రాయాలి. (PINK Seal పై P.O మరియు Agents Sign చేయాలి)

B) ఈ నల్ల కవర్‌ను మాదిరి పోలింగ్‌కు కేటాయించిన ప్రత్యేక ప్లాస్టిక్ బాక్స్‌లో పెట్టి దాని చుట్టూ గులాబి (PINK) పేపర్ సీల్ వేసి దానిపై P.S సంఖ్య — పేరు — అసెంబ్లీ సంఖ్య — పేరు — పోలింగ్ తేది: — వ్రాయాలి.

17. <u>ఉదయం గం॥ 6:45 ని॥లకు మాక్ పోలింగ్ పూర్తి అయ్యాక CU ను Seal చేయుట</u>

A) <u>Green Paper Seal</u> : ఈ ఎన్నికలకు కొత్తగా తయారు చేసిన "Green Paper Seal కు ముందు వైపు (Green) న Sr No: ఉంటుంది. వెనుక వైపు (white) నందు చివరలో ఒక వైపు 'A' మరొక వైపు 'B' అతుకునే స్టిక్కర్లు ఉంటాయి (ఈ ఎన్నికలలో B.U కు <u>Strip Seal</u> అవసరం లేదు)

1. White side మధ్యలో Green, Red colour Marks ఉంటాయి. ఈ green Paper Seal లో Green side లో Sr No: క్రింద భాగాన P.O మరియు 'ఏజంట్లు' సంతకాలు చేయాలి.
2. ఈ Seal ను Result Section door లోని లోపలి భాగంలో గల Frame నందు దూర్చాలి. Door మూసినపుడు white పైకి కనబడాలి. ఈ seal లో white side మధ్య గల Green colour Mark Result Button పైన Red colour mark Print Button పైన ఉండేటట్లు అమర్చాలి. (page No: 35)
3. Paper Seal (white side) లో రెండు చివరలు A, B అతుకునే స్టిక్కర్లు కనబడుతూ ఉండాలి.
4. ఇప్పుడు Result Button పైన ఉన్న Inner Door ను మూసి వేయాలి. Result Section ను Special Tag తో Wax Seal వేయాలి.

B) **SPECIAL TAG** ఇది మందమైన CARD దీనికి కుడి వైపు పైన ఒక Metal Ring hole ఉంటుంది. దీని మధ్యలో "CLOSE BUTTON" కనబడేటట్లు ఒక రంధ్రం ఉంటుంది. Special Tag కు ముందు భాగంలో Tag Sr.No: ఉంటుంది. దాని పై భాగాన C.U. Sr No: వేయాలి. వెనుక వైపు P.O మరియు Agents సంతకాలు చేయాలి. (Page No: 36) ఇప్పుడు Result Section 'Door' ను close చేసి దారంతో కట్టి ఈ దారాన్ని Special Tag metal Ring రంధ్రంలో దూర్చి దారంతో కట్టి Special Tag ను close Button కు అడ్డు రాకుండా అమర్చి Tag పై WAX Seal వేయాలి.

C) <u>ADDRESS TAG</u> Special Tag వేసిన తరువాత Result Section outer door మూసి దాని రెండు రంధ్రాల గుండా దారం దూర్చి ముడి వేసి దానిని Address Tag తో (Address tag లో P.S.No: — P.S.Name — Assembly Name — ఉంటాయి) WAX Seal వేయాలి.

5. ఇప్పుడు Green paper Seal లో (white side) ఒక చివరలో ఉండే 'A' side పై గల WAX paper తీసి 'A' side ను Result Section outer door పై అతికించాలి. అలాగే 'B' side పైన గల WAX paper తీసివేసి దీనిని outer door పైన అతికించిన 'A' part పైన అతికించాలి. ఇలా చేస్తే Green paper Seal SNo. పైన కనబడుతుంది. (page No: 37)

18 <u>V.V.PAT Seal</u> : V.V.PAT లోని "Drop Box" ఖాళీగా ఉందని ఎటువంటి slips అందులో లేవని ఏజంట్లకు చూపించి దాన్ని మూసి Drop Box ను దారంతో Address Tag తో Seal చేయాలి.

19. ఉదయం గం॥ 6:55 ని॥లకు B.U లను VVPAT లను (లోక్ సభ మరియు అసెంబ్లీ) ఓటింగ్ గదులలో ఉంచి (V.V.PAT ను B.U ఎడమ వైపు ఉంచాలి) C.U లకు కలపాలి. లోక్ సభ CU లను O.P.O-4 వద్ద అసెంబ్లీ C.U ను OP.O-5 వద్ద ఉంచాలి.

20. ఉదయం 6:58 ని॥లకు Declaration by the P.O before commencement of the poll Part-I నందు Agents సంతకాలు మరియు P.O సంతకం చేయాలి. (Loksabha మరియు అసెంబ్లీకి వేరు వేరుగా) Annexure - 6 (page No: 108)

21 <u>పోలింగ్ ప్రక్రియ (ఓటింగ్ ప్రక్రియ)</u>

పోలింగ్ రోజు ఉదయం గం॥ 7:00 లకు ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించాలి. C.U లో close button పై (Lid) మూత పెట్టి SWITCH ఆన్ చేయాలి. (రెండు C.U లను ఆన్ చేయాలి) Total button నొక్కి Votes 0 (zero) అని చూపాలి. ఓటర్లను P.S లోనికి అనుమతించాలి.

Ⓐ <u>1వ పోలింగ్ అధికారి</u> (A.P.O) ముందు ఓటరు A.P.O వద్దకు వెళ్లాలి. అతను ఓటరును గుర్తించి అతని పేరు ఓటర్ల జాబితా లోని అతని/ఆమె క్రమసంఖ్యను గట్టిగా చదువుతాడు. ఏజెంట్లు అభ్యంతరం చెప్పక పోతే Marked copy లో Red ink తో cross గా మార్క్ చేసి ఓటింగ్ కు అనుమతిస్తారు.

పు: [1 ⁄]  స్త్రీ [② ⁄]  ట్రాన్స్ జెండర్ [3* ⁄]

Ⓑ <u>2వ పోలింగ్ అధికారి (OPO-2)</u> వీరు మొందట ఓటరు ఎడమ చేతి చూపుడు వేలిపై Indelible Ink తో గుర్తు వేస్తారు 'A'. తరువాత Register of Voters (ఓటర్ల రిజిష్టరు) 17-A ని నిర్వహిస్తాడు. 17-A లోని 1వ కాలమ్ క్రమసంఖ్య 2వ కాలమ్ నందు ఓటర్ల జాబితా క్రమసంఖ్య వ్రాయాలి. 3వ కాలమ్ నందు ఓటరు తెచ్చిన గుర్తింపు పత్రం పేరు వ్రాయాలి. EPIC card అయితే (ఎలక్షన్ కమీషన్ జారీ చేసిన పత్రం) EP అని వ్రాయాలి. దీనికి ఎలాంటి నంబరు వ్రాయనవసరం లేదు. ఇవి కాకుండా ఇతర గుర్తింపు పత్రాలు యితే వాటి పేరు రాసి కార్డ్ యొక్క చివరి నాలుగు నంబర్లు Remarks కాలంలో వ్రాయాలి. 4వ కాలమ్ నందు ఓటరు పూర్తి సంతకం (Initial తో సహా) లేదా ఎడమ చేతి బొటన వ్రేలి ముద్ర తీసి కోవాలి. 17-A ప్రారంభంలో "Total in the C.U checked and found to be zero" అని వ్రాయాలి.

**<u>17-A- నమూనా</u>**

| క్రమ సంఖ్య | ఓటర్ల జాబితా క్రమసంఖ్య | గుర్తింపు పత్రం | సంతకం లేదా వేలిముద్ర | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | 799 | EP | R. Changalreddy | – |
| 2. | 612 | Aadhar | (signature) | 7799 |

Ⓒ <u>3వ పోలింగ్ అధికారి</u> (OPO-3) వీరు ఓటరు స్లిప్ లను (లోక్ సభ-తెల్లు అసెంబ్లీ-పింక్) రెండూ ఇవ్వవలెను. ఓటరు స్లిప్ నందు క్రమ సంఖ్య ఓటర్ల జాబితా క్రమ సంఖ్య వేసి O.P.O పొట్టి సంతకం (initial) చేయాలి. ఓటరును OPO-4 వద్దకు పంపాలి.

| voter slip | |
|---|---|
| S.No: | 01 |
| S.No of electoral | 799 |
| Initial of O.P.O | Rep |

(D) 4వ పోలింగ్ అధికారి (OPO-4) వీరు లోక్ సభ CU ను నిర్వహిస్తారు. ఓటరు నుండి white slip ను తీసుకొని ఒక కవరులో భద్రపరచుకొని లోక్ సభకు సంబంధించిన BU లో Ballot Button నొక్కి ఓటరును లోక్ సభ ఓటింగ్ గదిలోకి పంపి ఓటు వేయమని చెప్పాలి. అతను అభ్యర్థికి ఎదురుగా వున్న నీలి రంగు (Blue) బటన్ నొక్కి ఓటు వేసిన తరువాత Beep శబ్దం వస్తుంది. ఓటు వేసినట్లు నిర్ధారించుకున్నాక ఓటరును OPO-5 వద్దకు పంపాలి.

(E) 5వ పోలింగ్ అధికారి (OPO-5) వీరు అసెంబ్లీ C.U ను నిర్వహిస్తారు. ఓటరు తెచ్చిన pink slip తీసుకొని ఒక కవరులో భద్రపరచుకొని --- అసెంబ్లీ C.U లో Ballot Button నొక్కి ఓటరును అసెంబ్లీ ఓటింగ్ గదిలోకి పంపి ఓటు వేయమని చెప్పాలి. అతను ఓటు వేసినట్లు నిర్ధారించుకున్న తరువాత బయటకు పంపాలి.

22. Presiding officer :- పై ఓటింగ్ ప్రక్రియ నంతటిని P.O పర్యవేక్షించాలి. ప్రతి రెండు గంటలకు ఒకసారి Total button నొక్కి ఓటింగ్ సరళిని diary లో నమోదు చేసుకుంటూ ఉండాలి. Ballot unit లో పోలైన ఓట్లు 17-A Form లోని Total Votes కు సమానంగా ఉందో లేదో గమనిస్తూ ఉండాలి. అవసరమైన Forms, Annexures, covers పూర్తి చేసుకుంటూ ఉండాలి. 3:00 గం॥ల తరువాత Agents బయటకు పంపకూడదు.

23 సాయంత్రం 6:00 గం॥లకు పోలింగ్ ప్రక్రియ ముగుస్తుందనగా అప్పటికి ఓటర్లు క్యూలో ఉంటే వారికి చివరి నుండి 1, 2, 3 ----- slips ఇచ్చి వారిని కూడా ఓటింగ్ కు అనుమతించాలి. లేనిచో పోలింగ్ ప్రక్రియ నిలిపివేసి 6:00 గం॥లకు Total Button నొక్కి మొత్తం పోలైన ఓట్లను నమోదు చేసుకోవాలి. Agents కు చూపించాలి. తరువాత Lid (మూత) తీసి close Button నొక్కాలి. P.O closing time ను నమోదు చేసుకోవాలి.

24. సాయంత్రం 6:05 ని॥లకు Declaration by the P.O at the end of the poll (Annexure :6) part-III నందు Agents తో సంతకాలు తీసుకోవాలి. PO కూడా సంతకం చేయాలి.

25 సాయంత్రం 6:10 ని॥లకు రెండు (లోక్ సభ మరియు అసెంబ్లీ) CU లలో close Button పై మూత (lid) అమర్చి C.U లలో స్విచ్-ఆఫ్ (switch off) చేయాలి. C.U లకు V.V.PAT లకు B.U లకు మధ్యగల connection ను తీసివేసి వాటికి సంబంధించిన Box లలో భద్రపరచాలి. ఆ Box లకు Address tag తో wax Sealing చేయాలి.

26 సాయంత్రం 6:20 ని॥లకు CU, VVPAT మరియు B.U Box లకు Seal వేసిన తరువాత Agents తో Declaration After Sealing of voting machine Annexure - 6 part - IV నందు సంతకాలు తీసుకొని PO కూడా సంతకాలు చేయాలి. 17-C నకలును Agents కు ఇవ్వాలి.

27 సాయంత్రం 6:40 ని॥లకు : P.O. Diary, 17-C, P.O's Report, EVM papers scrutiny covers, statutory covers, Non statutory covers మిగతా అన్ని Forms, Annexures పూర్తి చేయాలి. వివరాలు లేని వాటికి 'Nil' - అని రాయాలి. అన్ని పూర్తయిన తరువాత C.U, V.V.PAT, B.U, forms, covers (six pockets) Pack చేసుకొని Receiving Centre కు చేరుకోవాలి.

ఇది సులభంగా అర్థం చేసుకోవడానికి తయారు చేయబడినది. ఇది ప్రామాణికం కాదు. ఎలక్షన్ నియమాలు మారుతూ ఉంటాయి. పూర్తి సమగ్ర సమాచారం కొరకు P.O's HAND BOOK చూడగలరు.

Prepared By : R. Changal Reddy S.A; (P.S) Cell 9985651038
Govt. High School, Kodur, Annamayya Dist

## Receiving Centre నందు అప్పగించవలసినవి. (Page No: 67)

A) First pocket Super Scribed as "EVM PAPERS COVER" (white) (3 items)

1) The un sealed Envelope Containing Accounts of Votes recorded 17-C — (2) 1. ఒరిజినల్ (white) 1 - డూప్లికేట్ (PINK) Annexure - 8 (page - 115)

2. Un Sealed Envelope containing the PRESIDING OFFICERS REPORT - I (Mock poll Certificate) II & III (2) (ఒరిజినల్ - 1 డూప్లికేట్ - 1) Annexure - 5 (page 109)

3. Sealed Black Envelope Containing printed VVPAT paper slips of the mock poll — (2) (ఒరిజినల్ - 1, డూప్లికేట్ - 1)

★ All three (3) items should be kept in un sealed white Envelope (1/1)

B) SECOND POCKET Super Scribed as "SCRUTINY COVER" (white) (4 items)

1 Un Sealed Envelope Containing the P.O. DIARY — (1) (Annexure - 7 page - 112)

2. Sealed Envelope Containing the Register of Voters - 17-A — (1)

3. Un Sealed Envelope Containing the list of blind and inform electors in form 14-A — (1) (Annexure — 18 page No: 131)

4. Un Sealed Envelope containing the visit sheet — (1)

★ All 4 (four) items should be kept in unsealed white Master Envelope (2/1)

C) THIRD POCKET : Super Scribed as STATUTORY COVER (white) (5 items)

1. Sealed Envelope Containing the marked copy of the Electoral Roll and list of C.S.V's if any — (1)

2. Sealed Envelope containing Voter's slips — (2) (white & pink)

3 Sealed Envelope containing unused, tendered ballot papers - (2) (ఒరిజినల్ - white & డూప్లికేట్ - pink)

4 Sealed Envelope containing the used Tendered Ballot papers and list in form 17-B — (2) (ఒరిజినల్ & డూప్లికేట్)

5. Sealed Envelop Containing challenged Votes in form — 14 — (1)

(87) D) FOURTH POCKET (un Sealed) Super Scribed as "NON STATUTORY COVER" (Yellow cover (11 items)

1) Envelope Containing the other copies of Electoral Roll — (1)

2) Envelope Containing the appointment letters of Polling Agents in form-10 — (2) (ఒరిజినల్ - 1 - డూప్లికేట్ - 1)

3) Envelope Containing the Election Duty Certificate in form - 12 B — (1)

4) Envelope Containing the "Declaration by Presiding officer" — (2) (ఒరిజినల్ - 1 డూప్లికేట్ - 1) (Annexure - 6 page No: 106)

5) Envelope Containing "Receipt Book" and cash in respect of challenged Votes — (1) Annexure — 19 page No: 132)

6) Envelope Containing the "Declarations obtained form Electors as to their age the list of Voters who have refused to make Declaration as to their age — (1) (Annexure - 16 page No: 129)

7) Envelope Containing "unused and Damaged" paper Seals and Special tags - (1)
8) Envelope containing unused "Voter's Slips" - 2 (white, pink)
9) Envelope containing form of "Declaration" by elector under 49 MA (1) Test vote (Annexure - 17 page No 130)
10) Envelope containing form of Declaration by electors in ASD list (Annexure - 14 page No 127) - (1)
11) Envelope Containing letter of Complaint to S.H.O - (1) Annexure - 20 (page : 133)

E). FIFTH POCKET Super Scribed HAND BOOK / MANUAL Etc (3+ items)
1) Hand Book for P.O Manual of E.V.M and VV.PAT
2) used and remaining indelible ink set
3) used stamp Pad (Brown colour)

F) SIXTH POCKET Super Scribed as OTHER MATERIALS (5 + items)
1) Candidates information Booklet
2) Other Un used forms
3) Metal Seal of the P.O
4) Arrow Cross - mark, rubber stamp.
5) Cup for Setting the indelible ink
6) All the other items if any (ఇలా 6 (Six) pockets తయారు చేసుకోవాలి)

ఈ క్రింది తెలిపిన క్రమంలో "Receiving Centre" నందు Annexure - 22 page No: 135 (ప్రకారం) Official incharge గారికి Hand over చేసి Receipt తీసుకొని సెలవు తీసుకొనవలెను.

## HAND OVER చేసే క్రమము

A) Electronic Voting Machines :
1) Sealed controlled unit (C.U) - 2 (లోక్‌సభ - 1, అసెంబ్లీ - 1)
2) Sealed Ballot unit (B.U) - 2 (అభ్యర్థుల బట్టి మారవచ్చు)
3) Sealed V.V PAT - 2 (లోక్‌సభ - 1 అసెంబ్లీ - 1)

B) POCKETS - 6 (Six)

| | | | |
|---|---|---|---|
| 1) First pocket | EVM PAPERS COVER | (white) | — 3 items |
| 2) Second pocket | SCRUTINY COVER | (white) | — 4 items |
| 3) Third Pocket | STATUTORY COVER | (white) | — 5 items |
| 4) Fourth Pocket | NON STATUTORY COVER | (yellow) | — 11 items |
| 5) Fifth pocket | HAND BOOK / MANUAL (Etc) | (Brown) | — 3 + items |
| 6) Sixth Pocket | OTHER MATERIALS | (Blue) | — 5 + items |

C) VOTING COMPARTMENTS - 2

D) Acquittance Roll of T.A to polling personnel if any.

మీరందరూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయముగా పూర్తి చేయగలరని ఆశిస్తూ ......

మీ శ్రేయోభిలాషి.

R. Changal Reddy SA (P. Science)
Govt High School Rl. Kodur, Annamayya (Dist)
Cell No : 9985651038.

## 1 TENDERED VOTES (49-P)

ఒక వ్యక్తి ఓటు వేయడానికి పోలింగ్ స్టేషన్ (P.S) లోనికి వచ్చినపుడు — ఆ వ్యక్తి ఓటును ఇంకొకరు ముందుగానే వేసివుంటే, వచ్చిన వ్యక్తి నిజమైన ఓటరు (గుర్తింపు పత్రాల ద్వారా) అయితే అతనికి ఇచ్చే ఓటును "TENDERED VOTE" (టెండర్డ్ ఓటు) అంటారు — ఆ వ్యక్తి EVM ద్వారా ఓటు వేయరాదు 17-A లో ఓటును నమోదు చేయరాదు. 17-B Form లో ఓటరు పేరు సంతకం తీసుకొని — అతనికి మొత్తం Tendered Ballot Papers (20) లో చివరి Sr No: (క్రమసంఖ్య) Ballot ఇవ్వాలి — ఆ Ballot paper లో వెనుకవైపు P.O సంతకం చేయాలి. Distinguish Mark stamp వేయాలి. Marked copy లో Note చేయరాదు. అతనికి Ballot paper లో Arrow Cross Mark రబ్బరు స్టాంపు ఇచ్చి ఓటింగ్ గదిలోకి వెళ్ళి ఓటు వేయమని చెప్పాలి. ఓటు వేసిన తరువాత దానిని మడిచి P.O కు తెచ్చి ఇవ్వాలి. దానిని P.O ప్రత్యేక cover లో 17-B Form తో పాటు ఉంచి Wax Seal చేయాలి. (లోక్ సభ, అసెంబ్లీ కి విడి విడిగా ఓటు ఇవ్వాలి Covers వేరువేరుగా ఉండాలి). ఇంకొక వ్యక్తి టెండర్డ్ Vote కు వస్తే — అతని Tendered Votes లో చివరి నుండి రెండవ Sr No: (క్రమసంఖ్య) ఇవ్వాలి. — ఈ Tendered Votes 2% మించి ఉండరాదు.

## 2. CHALLENGED VOTES

ఒక వ్యక్తి ఓటు వేయడానికి వచ్చినపుడు — అతను నిజమైన ఓటరు కాదని — అభ్యర్థి లేదా ఏజంటు భావిస్తే CHALLENGE చేయవచ్చు — అప్పుడు P.O అతనివద్ద రూ. 5/-లు తీసుకొని Annexure-19 Receipt Book (Page No: 132) పూరించి వ్యక్తి పేరు, సంతకం తీసుకోవాలి, ఏజంటుకు రూ 5/-లకు సంబంధించిన Receipt ఇవ్వాలి. వివరాలను List of challenged Votes Form-14 నందు వ్రాయాలి. ఓటరు సంతకం తీసుకోవాలి. challenge చేసిన వ్యక్తిని ముందుగా ఓటరు నిజమైన ఓటరు కాదని నిరూపించమని చెప్పాలి. తరువాత గుర్తింపు పత్రాలు V.A.O, B.L.O మరియు ఇతర గ్రామ సులను విచారించి P.O నిర్ణయం తీసుకోవాలి. వచ్చిన వ్యక్తి నిజమైన ఓటరు కాకుండే (Bogus) అయితే Annexure-20 (page No: 133) (letter to S.H.O) పూర్తి చేసి పోలీసులకు అప్పగించాలి. ఇప్పుడు challenge నిరూపణ అయినందువల్ల — ఆ Agent కు Annexure-19 లో సంతకం తీసుకొని రూ 5/-లు ఇచ్చివేయాలి.

ఒక వేళ challenge వీగిపోయి వచ్చిన వ్యక్తి నిజమైన ఓటరు అయితే అతనికి ఓటు వేయడానికి అనుమతించాలి. — ఆ వ్యక్తి ఓటును మామూలు ఓటరు మాదిరే EVM ద్వారా ఓటు వేయాలి. ఇటువంటి సందర్భములో Challenge Fee రూ 5/-లను వెనుకకు ఇవ్వకుండా ప్రభుత్వానికి జమ చేయాలి.

## 3 BLIND AND INFIRM VOTES (49 N)

గుడ్డివారు వికలాంగులు ఓటు వేయలేని పరిస్థితి ఉంటే సహాయకుని తేసి కోవచ్చు సహాయకునికి 18 సంవత్సరాలు నిండి ఉండాలి. సహాయకుని వివరాలను Annexure-18 (page No: 131) నందు నమోదు చేసి సంతకం తీసుకోవాలి. అప్పుడు సహాయకునితో పాటు ఓటరును రహస్య గదిలోకి పంపి మామూలుగా EVM ద్వారా ఓటు వేయమని చెప్పాలి. P.O గాని సిబ్బంది గాని సహాయకులుగా వెళ్ళరాదు. సహాయకుడు ఓటు రహస్యం ఎవరికి తెలియపరచరాదు. ఒక వ్యక్తిని ఒకసారి మాత్రమే సహాయకునిగా అనుమతించాలి. Form-14-A లో ఓటర్లను నమోదు చేయాలి.

4) 49-O ఓటు వేయకూడదని నిర్ణయించుకున్న ఓటరు :
17-A లో సంతకం చేసి ఓటు వేయనని నిరాకరించిన ఓటర్‌ను 49-O క్రింద నమోదు చేయాలి. 17-A. కాలమ్-1 సీరియల్ మార్చకూడదు. Ballot unit నొక్కిన తరువాత ఓటర్ నిరాకరిస్తే తరువాత ఓటర్‌ను ఓటు వేయడానికి అనుమతించాలి. ఈ 49-O ఓటర్ల వివరాలను 17-C కాలమ్ 4 నందు నమోదు చేయాలి.

5) 49-M ఓటు వేయడానికి అనుమతించని ఓటరు
17-A లో సంతకం చేసి ఓటు రహస్యంగా వేయకుండా నిబంధనలకు వ్యతిరేకంగా నడుచుకుంటే వారిని ఓటు వేయడానికి అనుమతించకూడదు. వారిని 17-A లోని రిమార్క్ కాలమ్‌లో అతని పేరుకు ఎదురుగా "ఓటు వేయనీయలేదు - నియమ భంగం జరిగినది" అని రాయాలి. (17-A కాలమ్-1 నందు సీరియల్ నంబరును మార్చకూడదు.) ఈ Voters వివరాలను 17-C కాలమ్-4 నందు నమోదు చేయాలి.

6) 49 MA TESTED VOTES
ఓటర్ ఓటు వేసినపుడు V.V. PAT లోని paper slip నందు తను ఓటు వేసిన అభ్యర్థి పేరు చిహ్నం తప్పుగా వచ్చియుంటే ఫిర్యాదు చేయవచ్చు. P.O 49-MA క్రింద ఓటరు నుండి లిఖిత పూర్వక Declaration Annexure-17 (page No: 130) నందు సంతకం తీసుకొని 17-A లో తిరిగి ENTRY ని వేసి Agents సమక్షంలో ఓటింగ్‌కు అనుమతించాలి. V.V.PAT slip పరిశీలించాలి. slip తప్పుగా ఉంటే R.O గారికి తెలిపి polling ఆపివేయాలి. ఆరోపణ తప్పు అని తేలితే (slip correct గా ఉంటే) 17-A లో రెండవ ENTRY కి ఎదురుగా ఏ అభ్యర్థికి ఓటు వేశారో ఆ అభ్యర్థి పేరు నంబరు, నమోదు చేసి ఓటర్ సంతకం తీసుకోవాలి. దీన్ని 17-C కాలమ్-5 నందు నమోదు చేయాలి.

7) ASD VOTES Absent, Shifted and Dead అని Marked copy లో నమోదు చేసి ఉండి ఆ జాబితా లోని వ్యక్తి ఓటరుగా వచ్చిన అతని గుర్తింపు పత్రాల ద్వారా నిజమైన ఓటరు అయితే అతని వద్ద Annexure-14 (page No: 127) Declaration నందు సంతకం తీసుకొని EVM ద్వారా ఓటు వేయనివ్వాలి.

8) Age Declaration: పోలింగ్ స్టేషన్(P.S)కు వచ్చిన ఓటరుకు 18 సం|| లు నిండలేదని Agents అభ్యంతరం తెలిపితే Annexure-15 (page No:128) నందు సంతకం తీసుకొని EVM ద్వారా ఓటింగ్ కు అనుమతించాలి. అలాగే Annexure-16 (page No:129) ను పూరించాలి.

9. Agents and Relief Agents Movement Register
Agents వారి Relief agents వచ్చే వెళ్ళే సమయాన్ని తెలిపే కదలికల షీట్ (Movement sheet) ను Annexure-11 (page No:124) నిర్వహించాలి. వారి సంతకాలు తీసుకొంటూ ఉండాలి.

Prepared By :- R. Changal Reddy S.A(P.S)
Govt. High School, Rly. Kodur
Annamayya District A.P
Cell No: 9985651038.